## వివాహము అన్ని విషయములలో ఘనమైనది హెబ్రీ 13:4

- భార్య దొరికిన వానికి మేలు దొరికెను అట్టివాడు యావె వలన అనుగ్రహము పొందినవాడు................................................................ సామెతలు 18:22
- సుబుద్ధి గల భార్య యావె యొక్క దానము ........................... సామెతలు 19:14
- గుణవతి గల భార్య దొరుకుట అరుదు అట్టిది ముత్యము కంటే అమూల్యమైనది................................ సామెతలు 31:10
- యోగ్యురాలు తన పెనిమిటికి కిరీటము.................................. సామెతలు 12:4
- జ్ఞానవంతురాలు తన ఇల్లు కట్టును........................................ సామెతలు 14:1
- నెనరు గల స్త్రీ ఘనత నొందును.............................................. సామెతలు 11:16
- యావె యందు భయభక్తులు కలిగిన స్త్రీ కొనియాడబడును....సామెతలు 31:30

## యావె యందు భక్తిగల భార్య ఎలా ఉంటుందో మీకు తెలుసా!

- భర్తకు అన్ని విషయములలో సాటియైన సహాయము............. ఆది 2:18
- కవిత్వాన్ని వ్రాయించగల ప్రేమమూర్తి.................................... ఆది 2:23
- భర్త కంటికి ఇంపైనది.............................................................. యెహె 24:16-18
- హత్తుకొనబడేది, ఏకశరీరి .................................................... ఆది 2:24-25
- భర్తను గౌరవించి తన దుఃఖమును నివారించునది.............. ఆది 24:65-67
- భర్తతో సరసమాడే సంసార స్త్రీ............................................. ఆది 26:8
- చస్తాను అని దెబ్బలాడే చనువు కలది.................................... ఆది 30:1
- బాధలను మరిచిపోయేలా చేయగలిగినది.......................... ఆది 41:50-52
- భక్తి మార్గంలో భర్తకు సహకరించేది.................................... లూకా 1:5,6
- భర్త ద్వారా  తప్పు జరగకుండా చూచునది........................... 1సమూ 25:23-32
- అవిశ్వాసియైన భర్తను విశ్వాసిగా మార్చగలుగునది................ 1కొరింథి 7:13,14
- భర్త ద్వారా ఎక్కువగా ప్రేమించబడునది................................ ఎస్తేరు 2:17
- యావె జనుల పట్ల శ్రద్ధాభక్తులు కనబరుచునది..................... 2రాజులు 4:8-37

గనుక ఇట్టి భార్యను కలిగియున్న ఓ పురుషుడా! నీకు సామెతలు 5:18,19 వలెను, ప్రసంగి 9:9 వలెను ఆమెతో జీవించి, ఆమెను నిష్టూరపెట్టక (కొలస్సీ 93:19), ఎడబాయక (1కొరింథీ 7:5), విశ్వాసఘాతకంగా ఉండక (మలాకీ 2:14-16), ఘనతయందు సన్మానించుచూ (1థెస్స 4:3-5) బలహీనమైన ఘటమని ఎరిగి (1పేతురు 3:7) జ్ఞానముతో కాపురము చేయుచూ నీ జీవితమును సుఖవంతము చేసుకో అదే నీ బ్రతుకునందు నీవు కష్టపడిచేసికొనిన యంతటికి నీకు కలుగు భాగము.